

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## కర్నూలు | నంద్యాల

సోమవారం | 13 మే 2024 | పేజీలు 8


ఉదయం పోలింగ్ 7 గంటలకే

# ఖచ్చితంగా మొదలు కావాలి



- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** నేటి ఉదయం 7 గంటలకు పోలింగ్ కచ్చితంగా మొదలు కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన అధికారులను ఆదేశించారు. ఆదివారం రాత్రి పోలింగ్ సన్నద్ధత పై రిటర్నింగ్ అధికారులతో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో, ఎంపీడీవో, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ మొదలుపెట్టి 6.30 గంటలకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత మాక్ పోల్‌లోని ఓట్లను తొలగించి 6:45కు కంపార్ట్మెంట్లలో మిషన్లను సిద్ధం చేయాలని మిగతా 2లో

# నేడే పోలింగ్

సాధారణ ఎన్నికల్లో కీలకమైన ఘట్టానికి నేడు తెరలేవబోతోంది. ఓటరు తన తుది తీర్పు ఇవ్వబోతున్నాడు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆదివారం ఇవిఎం మెషీన్లను భారీ బందోబస్తు మధ్య పోలింగ్ స్టేషన్లకు చేర్చారు. ఉదయం 7 గంటల నుండే ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేసేందుకు అవకాశం ఉంది. 6 గంటలలోగా క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఓటరు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే పోల్ డే సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసేందుకు పెద్ద ఎత్తున పోలీసు యంత్రాంగాన్ని వినియోగిస్తున్నారు. కర్నూలు జిల్లాలో 2,204 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేయగా 100శాతం వెబ్‌కాస్టింగ్‌కు ఎన్నికల కమిషన్ అనుమతించింది. నంద్యాల జిల్లాలో 1711 పోలింగ్‌సేషన్లుండగా 1350 పోలింగ్‌స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 34,43,870 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కర్నూలు జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా 20,54,563 మంది ఓటర్లుండగా, నంద్యాల జిల్లాలో 13,89,307 మంది ఓటర్లున్నారు. రెండు జిల్లాల్లో 793 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైనవిగా గుర్తించి తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.




- ఓటు హక్కు వినియోగించుకోనున్న 34.5 లక్షల మంది ఓటర్లు
- ఉమ్మడి జిల్లాలో 3.915 పోలింగ్ స్టేషన్లు
- రెండు పార్లమెంట్ స్థానాల్లో 50 మంది అభ్యర్థులు
- 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు 228 మంది అభ్యర్థులు
- 793 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన అధికారులు
- భారీ బందోబస్తు
- పోలింగ్‌స్టేషన్లకు చేరిన ఇవిఎంలు
- ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేసే అవకాశం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- భారీ బందోబస్తు
- కర్నూలు జిల్లాలో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- నంద్యాల జిల్లాలో 1711 పోలింగ్‌స్టేషన్లు ..1350 పిఎస్‌లలో వెబ్‌కాస్టింగ్
- బరిలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన,కేంద్ర మాజీ మంత్రి కోట్ల,మాజీమంత్రి
- అఖిలప్రియ,శాసనమండలి మాజీ చైర్మెన్ ఎన్.ఎం.డి ఫరూక్




కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :

మిగతా 2లో

**బరిలో 278 మంది అభ్యర్థులు :** రెండు జిల్లాల్లో 278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలుండగా, కర్నూలు పార్లమెం ట్ బరిలో 19 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, నంద్యాల పార్లమెంట్ బరిలో 31 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కర్నూలు జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 102 మంది, నంద్యాల జిల్లాలో 6 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 126 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇందులో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, కేంద్ర రైల్వేశాఖ మాజీ సహాయమంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, విధానసభ మాజీ చైర్మన్ ఎన్ఎండి ఫరూక్ తదితర ప్రముఖులు తమ భవిష్యత్తును తేల్చుకుంటున్నారు.

**వైసీపీ వర్సెస్ తెదేపా :** సార్వత్రిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున అభ్యర్థులు బరిలో ఉన్నా పోటీ మాత్రం ఎన్డీఏ (తెదేపా, భాజపా, జనసేన) కూటమి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మధ్యే ఉండబోతోంది. ఇండియా కూటమి నుండి కాంగ్రెస్‌పార్టీ, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి తెదేపా అభ్యర్థిగా బస్తిపాటి నాగరాజు, వైకాపా అభ్యర్థిగా బివై రామయ్య, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పిజి రాంపుల్లయ్యయాదవ్ బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్ స్థానానికి తెదేపా అభ్యర్థిగా బైరెడ్డి శబరి, వైకాపా అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా లక్ష్మీనరసింహయాదవ్ బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి మూడు పార్టీలు బడుగు వర్గాలకు టికెట్లు ఇవ్వగా, ఎవరు గెలిచినా బీసీలు పార్లమెంట్‌లో అడుగు పెట్టడం ఖాయంగా మారింది. ఇక, నంద్యాలలో వైకాపా, తెదేపా రెండు పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు ఇచ్చాయి.

**కర్నూలు జిల్లాలో 100 శాతం వెబ్‌కాస్టింగ్ :** కర్నూలు జిల్లాలో పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంతో కలిపి2,204 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తుండగా, 100శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో రెండు వెబ్ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. అక్కడ జరిగే పోలింగ్ ప్రక్రియను ఎన్నికల కమిషన్‌తో పాటు జిల్లా కేంద్రంలో ప్రత్యక్షంగా మానిటరింగ్ చేసే అవకాశం ఉంటుంది. జిల్లా కలెక్టర్ సృజన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వంద శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనలకు ఎన్నికల కమిషన్ అంగీకరించింది. కర్నూలు అసెంబ్లీ పరిధిలో 258, పత్తికొండలో 255, కోడు మూరులో 275, ఎమ్మిగనూరులో 272, మంత్రాలయంలో 237, ఆదోనిలో 256, ఆలూరులో 294, పాణ్యంలో 357 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

**పోలింగ్ స్టేషన్‌లోకి మొబైల్ ఫోన్లను అనుమతించరు :** పోలింగ్ స్టేషన్‌లోకి మొబైల్ ఫోన్‌ను అనుమతించకూడదని ఎన్నికల కమిషన్ నిబంధన విధించిం దని జిల్లా కలెక్టర్ సృజన చెప్పారు. పోలింగ్ బూత్‌లోని పోలింగ్ ఆఫీసర్‌ను మాత్రమే మొబైల్‌తో అనుమతిస్తారని ఆమె స్పష్టం చేశారు.

**కర్నూలు జిల్లాలో మోడల్ పోలింగ్ స్టేషన్లు :** కర్నూలు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ స్టేషన్ ఉంటుందని జిల్లా కలెక్టర్ సృజన చెప్పారు. కర్నూలు అసెంబ్లీలో 1, పత్తికొండలో 5, కోడుమూరులో 4, ఎమ్మిగనూరులో 3, మంత్రాలయంలో 4, ఆదోనిలో 1, ఆలూరులో 6, పాణ్యం నియోజకవర్గంలో 4 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. అలాగే 30 సంవత్సరాల లోపు యువతచే పోలింగ్ స్టేషన్ నిర్వహించేలా కర్నూలు, ఆదోనిలో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేస్తున్నారు. కేవలం మహిళలే నిర్వహించేలా ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక, దివ్యాంగులే నిర్వహించేలా కర్నూలు, ఆదోనిలో రెండేసి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఎన్నికల విధుల్లో మాతృమూర్తులు

- చిన్న పిల్లలను తీసుకొని పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన వైనం
- మదర్స్ డే రోజున విధులకు చంటిబిడ్డలతో హాజరైన తల్లులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం మదర్స్‌డే నిర్వహించుకున్న నేపథ్యంలో కర్నూలులో మాత్రం మాతృమూర్తులు ఎన్నికల మిగతా 2లో



చంటి బిడ్డలతో ఎన్నికల విధులకు హాజరైన వైనం

- గెలుపే లక్ష్యంగా అస్త్రశస్త్రాలు
- పోలింగ్‌కు సర్వం సిద్ధం
- ద్వితీయ శ్రేణి నాయకుల పైనే భారం
- అభివృద్ధి,సంక్షేమం పై వైసీపీ నమ్మకం
- ప్రభుత్వ వ్యతిరేకత.. మేనిఫెస్టో పై టీడీపీ ఆశలు

2లో

## వ్యూహం..ప్రతి వ్యూహం

సూర్య

సోమవారం | 13 మే 2024

# నేడే పోలింగ్





**కర్నూలు జిల్లాలో ముఖాముఖి పోటీ :**

కర్నూలు అసెంబ్లీ బరిలో తెదేపా నుండి టి.జి.భరత్, వైకాపా నుండి ఇంతియాజ్ బాష మధ్య పోటీ జరగబోతోంది. కోడుమూరు రిజర్వుడు నియోజకవర్గంలో తెదేపా నుండి బొగ్గుల దస్తగిరి, వైకాపా నుండి డాక్టర్ ఆదిమూలపు సతీష్ బరిలో ఉన్నారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ కాంగ్రెస్‌పార్టీ టికెట్‌పై పోటీ చేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెదేపా నుండి డాక్టర్ జయనాగేశ్వరరెడ్డి, వైకాపా నుండి బుట్టా రేణుక పోటీలో ఉన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో తెదేపా నుండి రాఘవేంద్రరెడ్డి, వైకాపా నుండి బాలనాగిరెడ్డి మధ్య పోటీ జరుగుతోంది. ఆదోని నియోజకవర్గంలో భాజపా అభ్యర్థిగా డాక్టర్ పార్థసారధి, వైకాపా నుండి సాయిప్రసాదరెడ్డి పోటీలో ఉన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో తెదేపా నుండి కెఇ శ్యాంకుమార్, వైకాపా నుండి కంగాటి శ్రీదేవి బరిలో ఉన్నారు. ఆలూరు నియోజకవర్గంలో తెదేపా నుండి వీరభద్రగౌడ్, వైకాపా నుండి విరూపాక్షి రంగంలో ఉన్నారు. పాణ్యం నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థిగా గౌరు చరిత, వైకాపా అభ్యర్థిగా సీనియర్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో ఉన్నారు.








**నంద్యాల జిల్లాలోనూ ముఖాముఖే... నందికొట్కూరు త్రిముఖ పోటీ :** నంద్యాల జిల్లాలో నందికొట్కూరు మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ ముఖాముఖి పోటీ జరుగుతోంది. వైకాపా, ఎన్డీఏ కూటమి మధ్యే పోటీ ఉంది. డోన్ నియోజకవర్గం నుండి రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ వైకాపా నుండి పోటీ చేస్తున్నారు. ఇక్కడి నుండి తెదేపా అభ్యర్థిగా కేంద్ర రైల్వేశాఖ మాజీ సహాయ మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి బరిలో ఉన్నారు. వీరిద్దరి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. నందికొట్కూరు ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉంది. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్ కాంగ్రెస్‌పార్టీ నుండి పోటీ చేస్తుండగా, తెదేపా నుండి జయసూర్య, వైకాపా నుండి డాక్టర్ దారా సుధీర్ మధ్య పోటీ ఉంది. శ్రీశైలం నియోజకవర్గం నుండి తెదేపాఅభ్యర్థిగా బుడ్డా రాజశేఖరరెడ్డి, వైకాపా అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి బరిలో ఉన్నారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థిగా ఎన్ ఎండి ఫరూక్, వైకాపా అభ్యర్థిగా శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి మధ్యపోటీ నెలకొంది. బనగానపల్లె నుండి తెదేపా అభ్యర్థిగా బిసి జనార్ధన్ రెడ్డి, వైకాపా నుండి కాటసాని రామిరెడ్డి మధ్య పోటీ ఉంది. ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థిగా మాజీ మంత్రి అఖిలప్రియ, వైకాపా అభ్యర్థిగా గంగుల బ్రిజేంద్రనాధరెడ్డి పోటీలో ఉన్నారు.





















## ఉదయం పోలింగ్ 7 గంటలకే ఖచ్చితంగా మొదలు కావాలి

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ ఆదేశించారు. తర్వాత ఏడు గంటలకు కచ్చితంగా పోలింగ్ స్టార్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సెక్టార్ ఆఫీసర్లు ఈరోజు రాత్రి అన్ని పోలింగ్ స్టేషన్లకు వెళ్లి పోలింగ్ స్టేషన్ ఈవీఎం ఎలా కనెక్ట్ చేయాలి, మాక్ పోల్ నిర్వహణ పై వీడియోలు చూసి రిఫ్రెష్ అయ్యేలా పోలింగ్ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. సెక్టర్ ఆఫీసర్లు రేపు ఉదయం ఏడు గంటలకే అన్ని పోలింగ్ స్టేషన్లకు వెళ్లి అన్ని మిషన్లు పనిచేస్తున్నాయా లేదా అని తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓ,ఏఆర్ఓ,సెక్టర్ ఆఫీసర్లు ఏదోఒక పోలింగ్ స్టేషన్లో మాక్ పోల్‌కు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతానికి సంబంధించిన నివేదికలను పంపాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ నిర్వహ ణలో ఎక్కడ పొరపాట్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అందరు ఆర్వోలతో ఈ అంశాల మీద వివరాల అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్‌లో ఆర్వోలు, ఏఆర్ఓలు, నోడల్ అధికారులు, సెక్టర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




## వ్యూహం.. ప్రతివ్యూహం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు అస్త్ర శస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. జిల్లాలో ఓటుకు నోటు చేరిపోయింది. ద్వితీయ శ్రేణి నాయకులపైనే పార్టీలు భారం కనిపిస్తుంది. అభివృద్ధి, సంక్షేమంపై వైసీపీ నమ్మకం పెట్టుకుంది. ప్రభుత్వ వ్యతిరేకత మేనిఫెస్టోపై టీడీపీ ఆశలు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా నినాదాన్ని కాంగ్రెస్ వినిపిస్తుంది. అధికార ప్రతిపక్షాలకు సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో పాగా వేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహ ప్రతివ్యూహాలను రచిస్తున్నాయి.జిల్లాలోని నంద్యాల, ఆళ్ళగడ్డ, బనగానపల్లె, పాణ్యం,శ్రీశైలం, నందికొట్కూరు, డోన్ నియోజకవర్గాలకు ఎన్నికల యంత్రాంగం రాత్రికి చేరుకుంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. జిల్లాలో వైసీపీ, టీడీపీ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్, ఎస్‌డిపిఐ అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్‌లో 31 మంది, నంద్యాల, బనగానపల్లె అసెంబ్లీలలో 28 మంది, నందికొట్కూరు, ఆళ్ళగడ్డ, శ్రీశైలం నియోజకవర్గాల్లో 18 మంది, డోన్‌లో 16 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1711 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 13,29,307 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జిల్లాలో 16,808 మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇప్పటికే ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో 1,350 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు. జిల్లాలో 4055 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఆళ్ళగడ్డలో 295, శ్రీశైలంలో 251, పాణ్యంలో (పార్ట్) 85, నంద్యాలలో 286, బనగానపల్లెలో 277, డోన్‌లో 291 పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలు చేశారు. పోలింగ్‌కు రెండు రోజులు ముందు డ్రై డేగా ప్రకటించారు. జిల్లాలో రూ.7.97 కోట్ల విలువైన వస్తువులను, నగదును సీజ్ చేశారు. అతి సున్నితమైన 403 పోలింగ్ కేంద్రాల్లో 330 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. నంద్యాల పార్లమెంట్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి, కాంగ్రెస్ అభ్యర్థిగా లక్ష్మీ నరసింహ యాదవ్‌లు పోటీ చేస్తున్నారు. అసెంబ్లీ అభ్యర్థులుగా నంద్యాలలో వైసీపీ అభ్యర్థిగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలంలో శిల్పా చక్రపాణిరెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నందికొట్కూరులో ధారా సుధీర్, గిత్త జయసూర్య, డోన్‌లో బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి, బనగానపల్లెలో కాటసాని రామిరెడ్డి, బిసి జనార్ధన్‌రెడ్డి, ఆళ్ళగడ్డలో గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, పాణ్యంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి, గౌరు చరితాల మధ్య పోటీ కనిపిస్తుంది. వైసీపీ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ తరుపున నంద్యాల, నందికొట్కూరు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న గోకుల్ కృష్ణారెడ్డి, తొగురు ఆర్థర్‌ల ప్రభావం ఎవరిపై పడనుందో తేలాల్సి ఉంది. ఓటుకు నోటును వార్డులు, గ్రామాల వారిగా ప్రధాన పార్టీలు చేర్చాయి. వైసీపీ ఓటర్లలో 80 శాతం, టీడీపీ ఓటర్లలో 75 శాతం పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. అధికార పార్టీకి వ్యవస్థ ఉండటంతో ఓటుకు నోటును సవ్యంగా చేర్చారు. తెలుగుదేశం పార్టీలో ఏర్పాట్లు లేకపోవడంతో ఓటుకు నోటును చేర్చడంలో అపసోపాలు పడుతున్నారు. ఓటుకు నోటు అందని ఓటర్లు ఆయా కార్యాలయాల వద్ద ఆందోళనలకు దిగుతున్నారు. పోలింగ్ రోజు వ్యవహరించాల్సిన అంశంపై పథక రచనలో అభ్యర్థులు మునిగిపోయారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు జనరల్ ఏజెంట్లను నియమించుకున్నాయి. ఓటర్లు తప్పని సరిగ్గా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికార యంత్రాంగం కోరుతుంది. ఇందు కోసం ర్యాలీలు, అవగాహన సదస్సులను నిర్వహించారు. వార్డు, గ్రామ స్థాయిలో ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకొని వచ్చే బాధ్యత ద్వితీయ శ్రేణి నాయకులపై పెట్టారు. గడచిన ఐదేళ్ళలో ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపైనే వైసీపీ అభ్యర్థులు నమ్మకంతో ఉన్నారు. ఐదేళ్ళలో ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు సూపర్ సిక్స్, ప్రజా మేనిఫెస్టో పైనే టీడీపీ ఆశలు పెట్టుకుంది. ప్రచార పర్వాన్ని అధికార ప్రతిపక్షాలు హోరాహోరీగా నిర్వహించాయి. ఆయా పార్టీల్లోని అసంతృప్తులను బుజ్జగిస్తూ మరోవైపు ప్రత్యర్థి పార్టీల్లోని అసంతృప్తులను తమ వైపుకు తిప్పుకోవడంలో సఫలం అయ్యాయి. మరి ఓటరు మహాశయుడు ఎవరి భవిష్యత్తును నిర్ణయిస్తారో వేచి చూడాలి.

# నిర్భయంగా ఓటరు ఓటు హక్కును వినియోగించుకోండి

- జిల్లాలో 1711పోలింగ్ కేంద్రాలు
- 13.89లక్షల మంది ఓటర్లు
- పార్లమెంట్‌కు 31మంది, అసెంబ్లీకి 126 మంది అభ్యర్థుల పోటీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల, ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలల్లోని రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 1,711 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 13,89,307మంది ఓటు హక్కును వినియోగించుకొనేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్లు కవర్ అయ్యేలా షామియానాలు, మంచినీటి వసతి, ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 13వ తేదీ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ప్రతి ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 10,226మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాలో 16,808మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి 31మంది అభ్యర్థులు ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి 18మంది, బనగానపల్లె 28, డోన్ 16, నందికొట్కూరు 18, నంద్యాల 28, శ్రీశైలం శ్రీశైలం 18మంది మొత్తం 157మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 1711 పోలింగ్ కేంద్రాలకు గాను 1350 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు పరిశీలిస్తారన్నారు. జిల్లాలో సమస్యాత్మక 455పోలింగ్ కేంద్రాల్లో లైవ్ టెలికాస్టింగ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఆళ్ళగడ్డలో 295, శ్రీశైలంలో 251, పాణ్యం పార్ట్ 85, నంద్యాల 286, బనగానపల్లె 277, డోన్ 291 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ అమలుతో పాటు రెండు రోజుల పాటు డ్రై డే పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. 5మందికి మించి వ్యక్తులు గుమికూడితే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలింగ్ అనంతరం శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలకు సంబంధించి ఆర్‌జీఎం ఇంజనీరింగ్ కళాశాల ఆళ్ళగడ్డ, బనగానపల్లె, నంద్యాల నియోజక వర్గాలకు సంబంధించి శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల, డోన్ నియోజక వర్గానికి సంబంధించి శాంతిరాం ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో స్వాధీనం చేసుకుని స్ట్రాంగ్ రూంల్లో భద్రపరుస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.7.97కోట్ల విలువైన వస్తువులు, నగదును సీజ్ చేశామన్నారు. అతి సున్నితమైన 403 పోలింగ్ కేంద్రాల్లో 330మంది మైక్రో అబ్జర్వర్లను నియమించి ప్రతి సన్నివేశాన్ని చిత్రీకరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అధికారులు, సిబ్బందిని తరలించడానికి 224ఆర్టీసీ బస్సులు, 72 ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేసి పోలింగ్ సామాగ్రిని సిబ్బందిని తరలించామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సమయంలో రెచ్చగొట్టడం, భయభ్రాంతులకు గురిచేస్తూ హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.


ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో కమాండ్ కంట్రోల్ రూం పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు


శాంతిరాం కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్లు

## ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

– జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి):** ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీరు, షేడ్స్, వికలాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలుగా ఉన్న ఓటర్లకు తగిన సహకారం అందించేందుకు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాలకు చెందిన సహాయకులను ఏర్పాటు చేశామన్నారు. వీరు త్వరిగతిన ఓటు హక్కు వినియోగించుకునేలా సహాయకులు తోడ్పాడతానరి తెలిపారు. వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రాలో వీల్‌చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బలగాల ద్వారా భద్రత కల్పించడం జరుగుతందని, ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకో వాలన్నారు. పోలింగ్ రోజున వర్షం వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వీలైనంత త్వరగా తమ ఓటు హక్కును వినియోగించుకో వాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజలందరి బాధ్యత అన్నారు. సోమవారం జరుగబోయే ఎన్నికల పండుగలో ఓటర్లు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌జి.సృజన

## వైభవంగా శ్రీ గురు గిరి సిద్దేశ్వరస్వామికి రుద్రాభిషేక పూజలు

★ భక్తులను ఆశీర్వదించిన రుద్రారాధ్య శివచార్యులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుందలోని ఆదివారం గడిగే బసవరాజు స్వగృహంలో శ్రీ గురు గిరి సిద్దేశ్వరస్వామి రుద్రాభిషేక పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కర్నాటక రాష్ట్రం తుమకూరు జిల్లా హందనకెరె మఠంకు చెందిన స్వామి వారి పీఠంకు ప్రత్యేకంగా పూజలు,పూల ఆలంకరణ,శివలింగానికి రుద్రాభిషేక పూజలు ఘనంగా చేశారు.గురువు రుద్రారాధ్య శివచార్యులు భక్తులకునాశీర్వాదం చేశారు.ఈ సందర్భంగా శివచార్యులు మాట్లాడుతు రెండవ కేదనాథ్ క్షేత్రంగా పిలవబడే శ్రీ గురు సిద్దేశ్వరస్వామి క్షేత్రాన్ని దర్శించుకోవాలని భక్తులకు తెలియజేశారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యాక్రమంలో గడిగే సోదరులు కేదరనాథ, రుద్రగౌడ, కాశి విశ్వనాథగౌడ, జగదీశ్, నిజగుణ, బసవ, భక్త మహిళలు పాల్గొన్నారు.


స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

## ఎన్నికల విధుల్లో మాతృమూర్తులు

(మొదటిపేజీ తరువాయి)

విధుల్లో పాల్గొనేందుకు తరలివచ్చారు. నగరంలోని ఔట్‌డోర్ స్టేడియం, సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానాల్లో పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పంపిణీ కేంద్రాల్లో చంటి బిడ్డలను చంకన పెట్టుకొని మాతృమూర్తులు ఎన్నికల విధులకు హాజరయ్యారు. చిన్నపిల్లలను తమ వెంట పెట్టుకొని వచ్చి ఎన్నికల సామాగ్రిని తీసుకున్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకొని తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఎన్నికల విధులు ఎంత ముఖ్యమైనా తల్లులకు తమ పిల్లలు ముఖ్యమన్నది ఈ చిత్రాలను చూశాక అనిపించక మానదు.







## ఘనంగా ఆదిశంకరుల జయంతి వేడుకలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆదిశంకరుల 2097 జయంతి వేడుకలను వేద పండితుల వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంత శర్మ, ఆంజనేయ శర్మ వేదమంత్రాలతో ఆలయ ప్రధాన అర్చకులు అర్జున శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆది శంకరుల చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆది శంకరుల జన్మ వృత్తాంతం గురించి వేద పండితులు భక్తులకు వివరించారు. షోడశ ఉపచార పూజలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


ఆదిశంకరాచార్యుల చిత్రపటం వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సూర్య



# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఈవీఎంలు

## - అనుమతి పత్రాలు అందజేసిన జేసీ



అనుమతి పత్రాలను అందజేస్తున్న జాయింట్ కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం జరిగే పోలింగ్‌కు ఈవీఎంలు తరలివెళ్లాయి. ఆదివారం సాయంత్రం ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బందికి అనుమతి పత్రాలను



ఆయా ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉన్న ఈవీఎంలు



ఈవీఎంలతో ఆయా ప్రాంతాలకు తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది

అందజేస్తూ ఏర్పాటు చేసిన వాహనాలలో ఈవీఎంలను తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. 286 కేంద్రాలకు




సిబ్బందిని తరలించడానికి సిద్ధంగా ఉన్న వాహనాలు

ఎన్నికల సిబ్బంది ఏర్పాటు చేసిన వాహనాలలో ఈవీఎంలను తీసుకుని వెళ్లారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై పూర్తి శిక్షణ ఇచ్చినట్లు జేసీ తెలిపారు. ఈవీఎంలు తరలించే ప్రతి బస్సుకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయగా వాహనాల వెంట పోలీసుల కాన్వాయ్ బయలుదేరింది.

# నేడు ఎన్నికల పోలింగ్ ఓటర్ల తీర్పు ఎవరికో...

★ డబ్బుల పంపిణీలో అవకతవకలు.. అసంతృప్తితో ఓటర్లు

★ గందరగోళంగా మారిన సార్వత్రిక ఎన్నికలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** సోమవారం ఎన్నికలకు పోలింగ్ జరగతుండడంతో అధికార యంత్రాంగ పోలింగ్ బూత్‌ల్లో ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇక ఓటర్లు ఓట్లను వేసేదే తరవాయి అని ఆధికారులు అంటున్నారు. ఆయితే ఈ ప్రజాస్వామ్యంలో ఓటర్ల తీర్పు ఎవ్వరికో అని సందేహం సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే నోటుకి ఓటు అనే నాదం బహిరంగంగా బలంగానే వినబడుతుంది. ఇరు పార్టీలు వారు ఓటర్లకు నోట్లు పంపిణి చేయడంతో కొందరికి అందతే చాలా మందికి అందలేదని ఓటర్ల చెప్పుకోస్తున్నారు. బూత్ వారిగా ఓటర్లకు అభ్యర్థులు లెక్కల ప్రకారంగా డబ్బులను సమకూర్చితే పంచేవారు అందరికి పంచలేదని చెబుతున్నారు. పక్కింటి పుల్లారావుకు అయతే ఇచ్చారు గానీ నాకు ఆయితే ఇవ్వలేదని ఎల్లారావు బయట చెప్పుకుని తిరుగుతున్నాడు. మరో పుల్లమ్మ నాకైతే ఇచ్చారని అంటే నాకు ఎందుకు ఇవ్వలేదని ఎల్లామ్మ అంటుంది. ఇలా ఓటర్ల మాత్రం ఆసంపృత్తితో ఉన్నారు. కొన్ని గ్రామాల్లో అయితే అభ్యర్థులు ఇచ్చిన డబ్బులో కొంత వరకు కోతను చేసి మిగిలిన డబ్బులు ఓటర్లకు పంపిణి చేసినట్లు సమాచారం. డబ్బుల విషయంలో ఓటర్ల తర్జన భర్జన పడుతున్నారు. ఇదేమి రాజకీయం డబ్బులు ఇస్తే అందరికి ఇవ్వాలని లేదంటే ఎవ్వరికి ఇవ్వరాదని అంటున్నారు. నాకు డబ్బులు ఇవ్వలేదని పలువురు ఓటర్లు స్లిఫ్‌లను చేత పట్టుకుని నాయకుల వద్దకు వెళ్లి చెబుతున్నారు. దింతో మండలంలో సార్వత్రిక ఎన్నికలు గందరగోళంగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రజా తీర్పు ఎవ్వరికో...వేచి చూద్దాం.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



కోవెలకుంట్లలోని పోలింగ్ కేంద్రం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** నేడు జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కోవెలకుంట్ల మండలంలో 45 పోలింగ్ కేంద్రాలు ఉండగా 39,564 మంది ఓటర్లు ఓట్లు వేయనున్నారు. ఇందులో 20,563 మంది మహిళా ఓటర్లు, 18,997 మంది పురుష ఓటర్లు, నలుగురు ఇతర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆయా గ్రామాలలో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు భద్రతా ఏర్పాట్లు పోలీసులు చేశారు.

## 13 రకాల గుర్తింపుతో

# ఓటు వేయొచ్చు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సాధారణ సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా పోలింగ్ రోజు ఎపిక్ కార్డు లేని ఓటర్లు 13రకాల గుర్తింపు పత్రాలు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు గుర్తింపు కార్డు, ఆదార్, జాబ్‌కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం, హెల్త్ ఇన్యూరెన్స్ స్మార్ట్‌కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, కార్మికశాఖ వారి స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్టు, ఫోటో కలిగిన పెన్షన్ కార్డు, సర్వీస్ ఐడి కార్డు, అధికారిక గుర్తింపు కార్డు, యూనిక్ డిజిబిలిటీ కార్డు ఉండాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రంలోనికి సెల్‌ఫోన్స్ గాని, ఎలక్ట్రానిక్ పరికరాలు గాని అనుమతించబడవని కలెక్టర్ తెలిపారు.

మండలంలో ఎన్నికలకు

# సర్వం సిద్ధం

- సాయంత్రానికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- బోధనం, శింగవరం గ్రామాలలో కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాట్లు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా నేడు జరుగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారమ సాయంత్రానికే మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సిబ్బంది ఈవీఎంలతో బ్యాలెట్ బ్యాక్సులతో చేరుకున్నారు. నాలుగు సెక్టోరియల్ అధికారుల పరిధిలో మండల వ్యాప్తంగా 46 పోలింగ్ కేంద్రాలలో 243 మంది ఎన్నికల సిబ్బంది విధులకు హాజరయ్యారు. అలాగే ప్రతి సెక్టోరియల్ పరిధిలో అదనపుగా రెండు ఈవీఏంలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల



ఈర్నపాడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో



ఏ.కోడూరు (185) పోలింగ్ కేంద్రాన్ని చేరుకున్న ఎన్నికల సిబ్బంది

వరకు క్యూలైన్ ఉన్నవారికి ఓట్లు వేయడానికి అనుమతి ఇస్తారని ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలైన శింగవరం, బోధనం గ్రామాలలో కేంద్రబలగాలతో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారని రూరల్ సీఐ శివకుమార్‌రెడ్డి తెలిపారు. ఈర్నపాడు గ్రామంలో స్రైకింగ్ ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో ట్రైనీ ఎస్ఐతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బండిఆత్మకురు ఎస్ఐ మల్లిఖార్జున తెలిపారు అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని గ్రామాలలో అల్లర్లు సృష్టించడంగాని, ఎన్నికలలో ఓటింగ్‌కు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## పోలింగ్‌కు

# సర్వం సిద్ధం

- మండల వ్యాప్తంగా 58 పోలింగ్ స్టేషన్లో ఏర్పాట్లు పూర్తి
- మోడల్ పోలింగ్ స్టేషనుగా ఓర్వకల్లు పోలింగ్ బూత్ 226
- మండల వ్యాప్తంగా 48,658 ఓటర్లు
- మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు
- సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా
- నేడే పోలింగ్




**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నేడే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా గ్రామాలలో 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలందరూ కూడా ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చు. వారి దగ్గర ఉన్న 12 గుర్తింపు కార్డులలో ఏ గుర్తింపు కార్డు పోలింగ్ కేంద్రానికి తీసుకొని వెళ్ళి ఓట్లు వేసుకున వచ్చు. మండల వ్యాప్తంగా 48658ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు మహిళలు 25 001, పురుషులు 23,639 ట్రాంజెండర్స్ 18 మంది అయితే మండల వ్యాప్తంగా 58 పోలింగ్ కేంద్రాల్లో వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటులు పూర్తి చేశారు . మోడల్ పోలింగ్ స్టేషన్ల ఓర్వకల్ పోలింగ్ బూతు 226 ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా58 పోలింగ్ భూతులకు ఐదు మంది సెక్టోరియల్ ఆఫీసర్లు 290 మంది పోలింగ్ సిబ్బంది, 19 మంది రూట్ ఆఫీసర్లను నియమించామని ఆదివారం సాయంత్రం 5:00 లకు పోలింగ్ బూత్లకు సిబ్బంది చేరుకొని ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేశామని మండలం ఏఈ ఆర్వో నటరాజ్ తెలిపారు. 58 పోలింగ్ బూత్ లో జరిగే ఎన్నికలకు 70 మంది కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగం 35 మంది సాయుధ బలగాల సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలు ప్రశాంతంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఫోటో హక్కును వినియోగించుకోవాలని సమస్యాత్మక గ్రామాలలో హింసలకు అల్లర్లకు తావు లేకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని ఎండలు ఎక్కువగా ఉన్నాయి కనుక ఉదయం పూట ఎక్కువ శాతం పోలింగ్ వెళ్లేలా చూసుకోవాలని ప్రజలకు ఎస్సై రాజారెడ్డి తెలిపారు.






చెరగని సిరా ఇతరులకు అందుబాటులోఉంటుందనేది

# తప్పుడు ప్రచారం

**– ఇతర సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు**

**– జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటు హక్కును వినియోగించుకోకుండా చూడాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతున్నది అంటూ సోషల్ మీడియాలో అవుతున్న దుష్ప్రచారాన్ని జిల్లా కలెక్టర్ జి.సృజన ఖండించారు. చెరగని సిరా ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని, ఈ సిరా భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. మరెవరికి ఇది అందుబాటులో ఉండదన్నారు. ఈ సిరా భారతీయ ఎన్నికల సంఘం వద్ద కాకుండా ఇతరులు ఎవరికైనా అందుబాటులో ఉంటుందనేది తప్పుడు ప్రచారం అన్నారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నంద్యాల పోలీసులపై

# ఎన్నికల సంఘం సీరియస్

**– శాఖ పరమైన విచారణకు ఆదేశాలు**

**– 60 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈసి ఆదేశం**

**– నంద్యాలలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పర్యటన ఎఫెక్ట్**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా పోలీసులపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. శనివారం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల పర్యటనకు అనుమతి లేకుండా అనుమతించడంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా పరిగణించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో అల్లు అర్జున్‌ను ఎలా అనుమతించారని రాష్ట్ర డిజిపిని కేంద్ర ఎన్నికల సంఘం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి, నంద్యాల టూ టౌన్ సీఐ రాజారెడ్డిపై చార్జ్‌షీట్ ఓపెన్ చేయాలని ఈసి ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అందులో శాఖపరమైన విచారణ జరిపి 60 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని పొందు పరచినట్లు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి లేకుండా కేసును మూసి వేయవద్దని అందులో స్పష్టం చేసినట్లుగా తెలుస్తోంది. నంద్యాలలో అల్లు అర్జున్ పర్యటన సందర్భంగా భారీ ఎత్తున జనం గుమ్మిగూడటం , అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడంపై ఇప్పటికే నంద్యాల పోలీసులు కేసు నమోదు చేసిన విషయం పాఠకులకు విధితమే. మాములు కేసును నమోదు చేసి పోలీసులు చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘానికి అల్లు అర్జున్ పర్యటన సాక్ష్యాధారాలతో ఫిర్యాదు అందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు డిజిపిని వివరణ కోరినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

ఈ.వి.ఎంలలో నిక్షిప్తం కానున్న

# అభ్యర్థుల భవితవ్యం



ఈ.విఎంలతో బయలుదేరిన ఎన్నికల సిబ్బంది

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** నేడు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థుల భవితవ్యం ఈ.వి.ఎంలలో నిక్షిప్తం కానుంది. బనగానపల్లె ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ఆదివారంనాడు ఎన్నికల సిబ్బందికి ఈ.వి.ఎం మిషన్లతోపాటు ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సామాగ్రిని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి వారికి అందించడం జరిగింది. బనగానపల్లె నియోజకవర్గంలో 277 పోలింగ్ కేంద్రాలకుగాను 1662మంది సిబ్బందిని నియమించడం జరిగింది. దాదాపుగా 75 బస్సులను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందిని సామాగ్రిని తరలించారు. ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

# నేడే ఎన్నికల పోలింగ్

## అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే





**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. ఆలూరు నియోజకవర్గంలో 294 పోలింగ్ బూత్ లు ఉండగా అందులో 294 పి.ఓ,ఏపీఓ లు,1178 సెక్టోరియల్ ఆఫీషర్లు,29 రూట్ ఆఫీసర్లు,176 రిజర్వు అధికారులు ను ఎన్నికల బరిలో నిలిచారు. ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాలకు మొత్తం 294 పోలింగ్ బూత్ లు ఉండగా ఆర్.ఓ రాము నాయక్ అన్ని ఏర్పాట్లు చేశారు.అయితే చాలా పోలింగ్ బూత్ లలో నీటి సౌకర్యం కల్పించుటలో అధికారాలు విఫలమయ్యారు. రిజర్వు లలో చాలా మంది ఎన్నికల విధులు నిర్వహిస్తామని ఆర్ ఓ లను అడిగి మరీ విధులకు హాజరవుతున్నారు.అయితే అంగన్ వాడి సిబ్బందిని పక్క మండలాలకు వేస్తే సరిపోయే వారిని సుదూర ప్రాంతాలకు వేయడంతో అసహనం వ్యక్తం చేశారు.ఎన్నికల విధుల్లో అంగన్ వాడీలకు వచ్చే బిల్లు తక్కువ ఉన్నా వారిని డివిజన్ దాటి జిల్లా సరిహద్దులు కూడా దాటించారు.ఎక్కడి అంగన్ వాడీలను అక్కడి మండలాలను మార్చి వేస్తే బాగుండేదని జిల్లా అధికారులు ఇచ్చే చిన్నపాటి బిల్లులు తమకు సరిపోవని బాహాటంగా చెప్పారు. ఏది ఏమైనా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో కింది స్థాయి అధికారులు ఊపిరి పీల్చుకోలేక పోయారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగితే అంతా సంతోషం వ్యక్తం చేస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

మండలంలో

# ఎవరిదో పై చేయి

- **ప్రభుత్వ పథకాలతో మెజార్టీ లభిస్తుంది : వైసిపి**
- **ప్రభుత్వ వ్యతిరేక విధానాలతోనే టిడిపికి మెజారిటీ : టిడిపి**
- **మెజార్టీ దిశగా ఇరుపార్టీల ప్రచారం**
- **ఓటుకు నోటు 1500,1000**

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ పోటాపోటీగా పనిచేసి తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు వారి వారి ప్రయత్నాలను కొనసాగిస్తూ ఉంటారు. నేడు జరిగే 2024 సార్వత్రిక ఎన్నికలలో మండలంలో 40 వేల 627 ఓట్లు ఉండగా పురుషులు 20వేల 186, స్త్రీలు 20439, ఓట్లు ఉండగ ఇతరులు రెండు ఓటు ఉన్నాయి. 19 గ్రామ పంచాయతీలు మండలంలో ఉన్నాయి, 15 మంది ఎంపీటీసీలు ఉన్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గ్రామాల్లో బరిలో తలపడ్డారు, 19 గ్రామ పంచాయతీలలో 15 గ్రామ పంచాయతీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా, చింతల చెరువు, రాంపల్లి, మద్దూరు, చిన్న వంగలి గ్రామాలలో టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. స్థానిక సంస్థల (ఎంపీటీసీ), జడ్పిటిసి ఎన్నికల్లో, తెలుగుదేశం పార్టీ పోటీలో ఉన్నప్పటికీ ఎన్నికల బరిలో నిలవడం అన్ని స్థానాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఎన్నికల్లో మండలం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ రావడం జరిగింది. అలాగే 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రస్తుత పార్టీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ నుండి అప్పటి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఎన్నికల్లో బరిలో నిలబడ్డారు . ఆ ఎన్నికల్లో చాగలమర్రి మండలం నుండి 75 95 ఓట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లభించాయి, 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరుగొడ్ల హుస్సేన్ తో పాటు మరికొంతమంది బరిలో ఉన్నారు. మండలంలో చాగలమర్రి 19 వార్డులు16413, ఓట్లు ఉండగా, చాగలమర్రి మినహా పల్లెలు 24214 ఓట్లు ఉన్నాయి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాము చేసిన సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో మెజార్టీ సాధిస్తామని దిశగా పనిచేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తీసుకెళ్లి ఎన్నికల్లో మండలం నుండి మెజార్టీ ఇచ్చి పట్టు నిలుపుకోవాలని విషయంగా వారు పనిచేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బలంగా ఉండడంతో 2019 మెజార్టీ అధిగమించాలని ఆ పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. మండలంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో గంగుల వర్గం గెలుపొందుతూ రావడం విశేషం, నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ ఇస్తారో వేచి చూడాల్సి ఉంది.

# ఓటు పండుగకు తరలివచ్చిన కర్నూలు వాసులు

**– బస్సులు లేక ఇబ్బంది పడ్డ ప్రజానీకం**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల పండుగకు కర్నూలు ప్రజలు తరలివచ్చారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్నారు. అయితే మే 13న సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లా వాసులు ఆయా రాష్ట్రాల నుంచి తమ నియోజకవర్గాలకు వచ్చేందుకు కర్నూలుకు తరలివచ్చారు. కర్నూలు ప్రధాన బస్టాండు నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. ప్రయాణీకుల రద్దీని తగ్గినట్లు బస్సులను ఏర్పాటు చేయలేదని పలువురు ప్రయాణీకులు అభిప్రాయపడ్డారు. దీంతో ఒక్కసారిగా ప్రైవేటు ట్రావెల్స్‌కు గిరాకీ పెరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ ప్రజల అవసరాన్ని ఆసరాగా చేరుకొని రేట్లను పెంచేశారు. ఆర్టీసీ అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఉంటే తమకు ఈ ఇబ్బంది వచ్చేది కాదని ప్రజలు తెలిపారు. ఏదీ ఏమైనప్పటికీ ఆయా రాష్ట్రాల్లో ఉంటున్న ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలిరావడం శుభపరిణామం.



బస్సుల కోసం పరుగులు తీస్తున్న జనం



బస్సులు లేక ప్రజలతో నిండిన బస్టాండు

సూర్య

సోమవారం | 13 మే 2024



General English

SI of Police
Mental Ability

# లక్ష్యం-2024

## కొత్త సంవత్సరం

## సాధించాల్సిన లక్ష్యాలు












# ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు









పొరపాట్లు లేకుండా

# పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయండి

– విధులకు రిపోర్ట్ చేయని వారిని సస్పెన్షన్ చేసే విధంగా చర్యలు

– జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయడంతోపాటు వీలైనంత త్వరగా డిస్ట్రిబ్యూషన్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. ఆదివారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించిన పో8లింగ్ మెటీరియల్ పంపిణీని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గంలో 258 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటికి 21సెక్టార్లుగా విభజించారన్నారు. పోలింగ్ సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి సజావుగా అందించడానికి కనీసం 10పోలింగ్ కేంద్రాలను ఒక సెక్టార్‌గా ఏర్పాటు చేసిన కౌంటర్‌కు కనీసం 2 లేదా 3 సెక్టార్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా 258పో8లింగ్‌కేంద్రాలకు గాను 21సెక్టార్లు, 8కౌంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధింత కౌంటర్‌లలో పీవో, ఏపీవో, ఓపీవోలు, బీఎల్‌వోలు ఉంటారన్నారు. అదే విధంగా మరో మూడు కౌంటర్లను రిజర్వ్డ సిబ్బంది కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి తయారు చేసిన చెక్‌లిస్టు ప్రకారం మెటీరియల్‌ను సిబ్బందికి అందజేయాలన్నారు. చెక్‌లిస్టు ప్రకారం మెటీరియల్‌నులు అందాయా లేదా అనే విషయాన్ని అక్కడే టెంట్‌లో ఏర్పాటు చేసిన టేబ్సుల్‌పై కూర్చొని చెక్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బందిని తరలించే రూఏట్ వాహనాలు సెక్యూరిటీతో వెళ్లే విధంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. డ్యూటీలకు రిపోర్ట్ చేయని వారిని సస్పెన్షన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రిటర్నింగ్ అధికారి భార్గవతేజ ఉన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ



ఎన్నికల సామాగ్రితో పోలింగ్‌కేంద్రాలకు బయలుదేరిన సిబ్బంది

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో ఆదివారం పంపిణీ చేసినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ తెలిపారు. ఔట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్పాచ్ సెంటర్లలో సెక్టార్ల వారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కౌంటర్ల వద్ద ఎన్నికల సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి ఇవ్వడం




జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి అవసరమైన వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. వాహనాల ద్వారా వారికి కేటాయించిన పోలింగ్‌కేంద్రాలకు చేరుకున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందితోపాటు సెక్టోరల్ అధికారులు, పోలీసు సిబ్బంది, బూత్ లెవల్ ఆఫీసర్లు కూడా ఉన్నారన్నారు. 137కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 258పోలింగ్ కేంద్రాలకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 258అసెంబ్లీ, పార్లమెంటుకు ఈవీఎంలను కేటాయించడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన 258మంది పీవోలు, 258మందిఏపీవోలు, 1,302ఓపీవోలు సోమవారం ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఓటర్లందరూ పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.






4వేల మంది పోలీసులతో

# పటిష్ట భద్రత : ఎస్పీ



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్నిముందు జాగ్రత్త చర్యలు చేపట్టిందని ప్రజలు స్వేచ్ఛాయుతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లోని పోలింగ్‌కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే తమ లక్ష్యమన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ, ఓటర్లతోపాటుగా వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, ఏ ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తోడ్పాడలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు, ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదని, ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు. నాన్ కేడర్ ఎస్పీ ఒకరు, నలుగురు అడిషనల్ ఎస్పీలు, 14మంది డీఎస్పీలు, ఇద్దరు ట్రైనీ డీఎస్పీలు, 47మంది సీఐలు, 74మంది ఎస్ఐలు, 40మంది ట్రైనీ ఎస్ఐలు, 477మంది ఏఎస్‌లు, 8మంది ఎఆర్ ఎస్ఐలు, 136మంది హెడ్ కానిస్టేబుల్స్, 1051మంది సివిల్ పోలీసులు, 258మంది సివిల్ పోలీసులు, 812మంది హోంగార్డులు, 3ప్లటూన్ల ఏపీఎస్పీ బలగాలు, 10కంపెనీల సీఏపీఎఫ్ పారా మిలటరీ బలగాలు, 150మంది కర్ణాటక పోలీసులు, 410మంది కర్ణాటక హోంగార్డులు, 372మంది ఎక్స్ సర్వీస్ ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఏదైనా అనుకొని సంఘటన జరిగితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి నిర్వహించాలని, విధులు కేటాయించిన చోట తమ విధులను పారదర్శకంగా నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు.

ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే

# చట్టపరంగా చర్యలు : ఎస్ఐ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని గడివేముల ఎస్ఐ బిటి. వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 144 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రాలు సమీపంలో 3 లేదా 4 కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపులు గుంపులు సంచరిస్తే చర్యలు తప్పవని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఓటుహక్కు వినియోగించుకునే వారు తప్ప ఇతరులు ఉండకూడదు అన్నారు. స్థానిక వీఆర్వో మరియు వీఆర్ఏలకు కొన్ని సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ పార్టీలకు అతీతంగా సహకరించాలని గ్రామాల్లో అల్లర్లు గాని అశాంతి గాని కల్పించడానికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గ్రామాల్లోని ప్రజలు సోదర భావంతో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన బెదిరించిన ఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నింటిని ఎన్నికల అధికారులు గమనిస్తూ ఉంటారని ఎస్ఐ బిటి. వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు కూడా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నాయని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించాలని కోరారు. యస్ఐ, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులలో

# అప్రమత్తంగా ఉండాలి

– పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేసిన ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి జిల్లాలోని ఆళ్ళగడ్డ, బనగానపల్లె నియోజకవర్గాలకు సంబంధించిన పోలీస్ అధికారులకు, బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి దిశానిర్ధేశం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాలలో గల అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రత చర్యలు వివరించారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ ఓటర్లతో పాటుగా వృద్దులకు, బాలింతలకు ఓటర్లతో పాటుగా మహిళలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు, ప్రజలు గుంపులుగా ఉండకుండా చూడాలని, బారికేడింగ్ ఉండే విధంగా అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100మీటర్ల లోపల ఎవరూ గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికలతో సంబంధం లేని వ్యక్తులను పోలింగ్ బూత్‌లలోకి అనుమతించరాదన్నారు. జిల్లాలోని అన్ని సమస్యాత్మక పోలింగ్ స్టేష్లకు సీఆర్‌పీఎస్ బలగాలను కేటాయించడం జరిగిందని, ఈ ఎన్నికలకు 13 కంపెనీల సిబ్బంది రావడం జరిగిందని ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియేను అంతా సీసీ కెమెరాలతో, సమస్యాత్మక ప్రాంతాలు డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలతో చిత్రీకరణ చేయాలని తెలిపారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వీడియో చిత్రీకరణ ఏయాలని అధికారులకు సమాచారం అందించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి నిర్వహించాలని, విధులు కేటాయించిన చోట తమ విధులను పారదర్శకంగా నిర్వర్తించాలని ఎవరైనా విధులలో అలసత్వం వహిస్తే తక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, ఆళ్ళగడ్డ డిఎస్పీ షర్ఫుద్దీన్, ఆళ్ళగడ్డ బనగానపల్లె టౌన్, రూరల్ ఇన్‌స్పెక్టర్లు సీఆర్‌పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి దిశానిర్ధేశం చేస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి



విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది